తేదీ 22.11.2003, స్నాతకోత్సవం, సాయికుల్వంత్ సభామండపం

# స్వార్థాన్ని త్యజించినప్పుడే నిజమైన ప్రేమ నిలుస్తుంది

ఖండ ఖండాంతర ఖ్యాతి నార్జించిన
మహనీయులను గన్న మాతృభూమి
పాశ్చాత్య వీరుల పారద్రోలించియు
స్వాతంత్ర్యమును గన్న సమరభూమి
పాండిత్యమున చాల ప్రఖ్యాతి గాంచియు
ప్రతిభ చూపించిన భరతభూమి
సంగీత సాహిత్య శాస్త్రీయ విద్యల
ధీశక్తి చూపిన దివ్యభూమి
చిత్రకళలతోడ చిత్రమైయున్నట్టి
భరతభూమియందు జననమొంది
భరతమాత ధర్మభాగ్యంబు కాపాడ
బాధ్యతంతయు మీదె బాలులార!

ప్రేమస్వరూపులారా!

భారతదేశము అన్నివిధములుగా గొప్ప కీర్తిని ఆర్జించిన దేశము; లౌకిక, భౌతిక, నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక రంగములన్నింటియందుకూడా గొప్ప ఖ్యాతి గడించినటువంటిది; గొప్ప ఆదర్శాలను అందించినటువంటిది. ఇట్టి పవిత్రమైన భారతభూమియందు జన్మించి భారతీయులనే కీర్తినార్జించి, భారత జలమును గ్రోలుతూ, భారతీయులమని

srisathyasaivachanamrutam

చెప్పుకొనుటకు సిగ్గుపడుతుంటారు చాలామంది. భారతదేశమునందు జన్మించిన ప్రతి వ్యక్తికూడను గొప్ప కీర్తిని సాధించినవాడే! 'భారతీయుడు' అనిపించుకోవడమే గొప్ప గర్వకారణం. అన్ని దేశములకంటే భారతదేశము ఎంతో గొప్పది. భారతదేశమునకున్న సత్కీర్తి యే దేశమునకూ లేదు. ఇట్టి పవిత్రమైన దేశమునందు ఉద్భవించిన భారతీయుడు ఎంతటి పవిత్రుడుగా ఉండాలి! గర్వకారణంగా ఉండాలి. అన్ని దేశములకూ తాను ఆదర్శ ప్రాయుడుగా నిలవాలి. కాని, ఈనాడు భారతీయులు నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక రంగములందు ఎందులకో వెనుకంజ వేస్తున్నారు. కీర్తిని సాధించడానికి బదులు అపకీర్తి పాలవుతున్నారు.

ప్రేమస్వరూపులారా! మీరు ప్రత్యేకించి కీర్తిని సాధించలేకపోయినప్పటికీ కనీసం ఉన్న కీర్తినైనా నిలుపుకోండి. భారతీయులనే పేరును నిలబెట్టుకుంటే చాలు. ఎక్కడికి వెళ్ళినప్పటికీ 'నేను భారతీయుడను' అని మీరు సగర్వంగా చాటుకోవాలి. అటువంటి దేశాభిమానము కలిగిన భారతీయులు ఈనాడు ఎక్కడా కనిపించడంలేదు. చాలామంది విదేశాలకు వెళ్ళి మాతృదేశాన్ని మరచి పోతున్నారు. మాతృభూమిని మరచినవాడు కృతఘ్నుడనే చెప్పవచ్చును. తల్లిని మరచిన పుత్రుడు ఎంత అపకీర్తి పాలౌతాడో మీకు తెలుసు. మాతృదేశము అందరికీ పూజనీయమైనది. మాతృదేశసంస్కృతిని నిలబెట్టడానికి మనం ఎంతైనా శ్రమపడాలి.

**భారతదేశము వేదాల పట్టుగొమ్మ**
**యజ్ఞయాగాది క్రతువుల కాటపట్టు**
**పెక్కు అవతారములను గన్న పెద్దతల్లి**
**నీతి నియమాలు జూపెడి త్యాగభూమి**

ఇట్టి భారతదేశముయొక్క అభివృద్ధికి ఈనాడు మీరు ఎందుకు పాటుపడడం లేదు? విదేశాలను గొప్పగా వర్ణించడానికి మీరు పూనుకుంటున్నారేగాని, స్వదేశం యొక్క ఔన్నత్యమును ఏమాత్రం గుర్తించడంలేదు. సర్వధర్మములకూ మూలమైనది భారతదేశము. భారతీయ సంస్కృతి, 'సత్యం వద, ధర్మం చర' ఈ రెండింటినీ ముఖ్యమైన ఆదర్శంగా, మూలాధారంగా తీసుకుంది. అందువల్లనే, త్రికాలములందూ తరగని, చెదరని ఘనకీర్తిని



sri sathyasai vahini

సాధించినది. అయితే, భారతదేశం ఏనాడూ కీర్తికోసం ప్రాకులాడినటువంటిది కాదు. భారతీయుల స్వభావమును పురస్కరించుకొని భారతదేశానికి కీర్తి సహజంగానే చేకూరుతూ వచ్చింది. భారతీయ సంస్కృతియందు ప్రధానమైనటువంటిది త్యాగము. భారతీయులు ఏనాడూ స్వార్థమునకై పాటు పడినటువంటివారు కారు. స్వార్థస్వప్రయోజనాలను ప్రక్కకుపెట్టి లోకశ్రేయస్సుకై పాటుపడుతూ వచ్చారు. అందుచేతనే, అనాది కాలమునుండి అప్రమేయమైన కీర్తిని సాధిస్తూ వచ్చారు. భారతీయులు ధర్మము యొక్క నీడయందే తమ జీవనం సాగిస్తూవచ్చారు. సత్యమే భారతీయులయొక్క శ్వాస. ఇటువంటి పవిత్రమైన భారతదేశంలో జన్మించి ఈనాడు మనం చేస్తున్న దేమిటి? దినములు గడిచేకొలదీ భారతదేశముయొక్క కీర్తిని మరచిపోతూ వస్తున్నామేగాని, దీనిని ఉద్ధరించడానికి ఏమాత్రం కృషి చేయడం లేదు. మన ప్రాణము భారతీయ ధర్మమునకు అర్పితం కావాలి. ధర్మమునకై త్యాగం చేసినవాడే నిజమైన భారతీయుడు. ఏ చిన్న విషయమునందైనా ధర్మాన్ని లక్ష్యమునందుంచుకొని పాటుపడుతూ వచ్చినది భారతదేశము. దీనికి సత్యమే ప్రధానమైన ప్రమాణము. ప్రాచీన భారతీయులు సత్యమును ప్రమాణంగా తీసుకోవడంచేతనే ఎన్ని తరములు, ఎన్ని యుగములు గడిచినా తరగని కీర్తిని సాధించగల్గారు. కాని, ఈనాటి భారతీయులు ధనమే ప్రధానమని భావిస్తున్నారు. ధనము ప్రోగుచేసుకోవడానికి ప్రాకులాడుతున్నారేగాని, ధర్మముకోసం పాటు పడడం లేదు. Money comes and goes, but morality comes and grows. కాని, ఈనాటి మానవుడు 'మనీ'కోసం 'మొరాలిటీ'ని విస్మరిస్తున్నాడు. నైతిక విలువలు గలవాడే నిజమైన భారతీయుడు.

**ధనంకోసం ధర్మాన్ని అమ్ముకోవద్దు**

విద్యార్థులారా! మీరు చదివే చదువులు మనసును పవిత్రం గావించుకోవడానికే గాని, 'మనీ' సంపాదించడానికి కాదు. విద్య కేవలం ధనార్జన నిమిత్తం కాదనే సత్యాన్ని మొట్టమొదట గుర్తించండి. ధనంకోసం ధర్మాన్ని అమ్ముకోవద్దు. మన ప్రాణము ధర్మానికి అర్పితం కావాలిగాని, ధనానికి కాదు. ధర్మమే మన ప్రాణం. సత్యమే మన శ్వాస. త్యాగమే మన స్వభావం. ప్రాపంచికమైన పేరుప్రఖ్యాతుల కోసం మనం పాటుపడనక్కర్లేదు.

sri sathyasai vahanamrutam

స్వార్థస్వప్రయోజనములను ప్రక్కకుపెట్టి సత్యధర్మములకోసం పాటుపడాలి. కాని, ఈనాడు సత్యధర్మములకోసం పాటు పడేవారు ఎక్కడా కనిపించడం లేదు. ఎన్ని తరములనుండో, ఎన్ని యుగముల నుండో భారతదేశమును కాపాడుతూ వచ్చినవి సత్యధర్మములే! సత్యధర్మములకు తమ జీవితాన్ని అంకితం గావించిన మహానుభావులు ఎందరో జన్మించారు. 'ఎందరో మహానుభావులు అందరికీ వందనములు...' అన్నాడు త్యాగరాజు. భారతదేశంలో అనేకమంది గొప్పగొప్ప కవులు, విద్వాంసులు, త్యాగమూర్తులు జన్మించారు. అలాంటివారిని ఈనాడు మనం మరచిపోతున్నాము. వారు డబ్బుకోసం, పేరుప్రతిష్ఠలకోసం ఏనాడూ పాటుపడలేదు. త్యాగభావంతో తమ జీవితాన్ని గడిపారు. త్యాగమే నిజమైన యోగము. అట్టి యోగమును సాధించి మీరు దైవానుగ్రహమునకు పాత్రులు కావాలి.

ఈనాడు ఎక్కడికి పోయినా, ఏ మూల చూసినా ధనాశ మితిమీరిపోయింది. సంగీతము, సాహిత్యము, నాట్యము ఇత్యాది అన్ని కళారంగాలలోనూ ధనమే ప్రధానమని భావిస్తున్నారు. అన్నింటిలో 'బిజినెస్ మైండు'తో ప్రవేశిస్తున్నారు. సంగీతం ఎంత మధురమైనది! దానినికూడా అమ్ముకుంటున్నారు. అయితే, అందరూ ఆవిధంగా లేరు. మీకు తెలుసు – ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి తన గాన మాధుర్యముచేత ఘనకీర్తిని సాధించింది. ఆమె ఏనాడూ డబ్బుకోసం పాటు పడలేదు. 'డబ్బు వస్తుంది, పోతుంది. నేను డబ్బు కోసం పాడటం లేదు. భారతదేశముయొక్క కీర్తిని నిలబెట్టేకోసం పాడుతున్నాను,' అని ఆమె చెప్పింది. అట్టి కీర్తిని మనం సాధించాలి. 'బిజినెస్ మైండు'ను (వ్యాపార ధోరణిని) విడనాడి త్యాగమయమైన జీవితం గడపాలి. Self enquiry అంటే, ఆత్మవిచారణకు పూనుకోవాలి. ఆత్మవిశ్వాసాన్ని (Self confidence) నిల్పుకోవాలి. ఆత్మవిశ్వాసం మనకు ఆత్మసంతృప్తిని (Self satisfaction) కల్గిస్తుంది. ఆత్మసంతృప్తి స్వార్థత్యాగానికి దారితీస్తుంది. స్వార్థత్యాగము (Self sacrifice) ద్వారానే ఆత్మసాక్షాత్కారము (Self realisation) ప్రాప్తిస్తుంది.

sri sathyasai vahamrutam

**స్వార్థాన్ని విడిచి సత్యధర్మాలకోసం పాటుపడండి**

విద్యార్థులారా! మీరెన్నో చదువులు చదువుతున్నారు. కాని, ఏమి ప్రయోజనం?

**చదువులన్నియు చదివి చాల వివేకియై**
**మదిని తన్నెరుగడు మందమతుడు**
**ఎంత చదువు చదివి ఏరీతి నున్నను**
**హీనుడవ గుణంబు మానలేడు**
**తరచి చదువు చదువ తర్కవాదమెగాని**
**పూర్ణజ్ఞానంబెపుడు పొందలేడు...**

జ్ఞానమే భారతీయులయొక్క నిజమైన శక్తి. అట్టి శక్తిని భారతీయులు స్వార్థంచేత నాశనం చేసుకుంటున్నారు. ఈనాడు చాలామంది గొప్ప విద్యావంతులున్నారు. కాని, వారు లోకానికి చేస్తున్న ఉపకారమేమిటి? త్యాగానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? ఏమీ చేయడం లేదు. Selfishness (స్వార్థాన్ని) వీడనంతవరకు మనం ఏమాత్రం మంచిని సాధించలేము. Fish is better than selfish అన్నారు. చేప నీటిలో సంచరిస్తూ అందులో ఉన్న మలినపదార్థాలను భుజించి నీటిని శుభ్రపరుస్తుంది. కాని, స్వార్థపరుడు సమాజంలో జీవిస్తూ సమాజాన్ని కలుషితం గావిస్తాడు. మీరు స్వార్థంకోసం పాటుపడకండి. సత్యధర్మాల కోసం మీ ప్రాణాన్నైనా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండండి. ఈనాడు చాలామంది సత్యం చెప్పడానికి భయపడుతున్నారు. అసత్యం చెప్పడానికైతే భయపడాలిగాని, సత్యం చెప్పడానికి భయమెందుకు? సత్యం భయరహితమైనది. కాబట్టి, భయరహితంగా జీవించాలంటే మీరు సత్యమునే పలకాలి. ప్రేమను మీ ప్రాణంగా తీసుకోవాలి. సత్యమును మీ శ్వాసగా భావించాలి. ప్రేమకు, సత్యానికి చాలా సన్నిహిత సంబంధమున్నది. ఈనాటి మానవుడు, 'ప్రేమ, ప్రేమ...' అంటున్నాడు కాని, ప్రేమ అంటే ఏమిటో తనకు తెలియడం లేదు.

sri sathyasaivachanamrutam

**ప్రేమకు ప్రాణమైనా ఇవ్వాలి**

ముఖ్యంగా ఈనాటి విద్యార్థుల్లో ప్రేమ అనేది పెడమార్గం పడుతున్నది. ప్రేమను చాలా అల్పమైనరీతిగా ఉపయోగపెడుతున్నారు. ఎవరినో ఒకరిని ప్రేమిస్తారు, ఆ ప్రేమనే ప్రాణ సమానంగా భావిస్తారు. అది కాదు నిజమైన ప్రేమ. స్వార్థాన్ని త్యాగం చేసినప్పుడే నిజమైన ప్రేమ నిలుస్తుంది. మీరు ప్రాణరహితమైన ప్రేమను ఆశిస్తున్నారు. ప్రాణ సహితమైన ప్రేమను మీరు సంపాదించాలి.

**ప్రేమ రూపము బ్రహ్మంబు ప్రేమమయము**
**ప్రేమ ప్రేమతో సంధింప నీమమగును**
**కాన ప్రేమను పూర్తిగ కలిగియున్న**
**అద్వితీయము చెందగ అర్హుడగును**

ప్రేమ భగవంతుడు అనుగ్రహించిన వరప్రసాదము. భగవంతుడిచ్చిన ప్రేమతో ప్రజలకోసం ఎవరైనా పాటుపడుతున్నారా? ఎవ్వరూ పాటుపడడం లేదు. ఈనాడు 'యూనిటీ' (ఐక్యత) ఏమాత్రం లేదు. 'యూనిటీ' ఉన్నప్పుడే 'కమ్యూనిటీ' (సమాజం) అభివృద్ధికి వస్తుంది.

ప్రేమస్వరూపులారా! మీరు ప్రేమ అనే పదానికి లౌకికమైన అర్థం తీసికొని ప్రేమను పెడమార్గంలో ఉపయోగపెట్టుకోకండి. ప్రేమ అనే పదము చిన్నదే గాని, అందులో అనంతమైన సారమున్నది. కాని, మీ ప్రేమను మీరు అల్పమైన మార్గములో ప్రవేశ పెడుతున్నారు. ప్రేమ అంటే ఏమిటి? మీకు ఏది ప్రీతికరంగా ఉంటుందో దానిని పరులకుకూడా అందించాలి. అదే నిజమైన ప్రేమ. అది భగవంతుని దగ్గరినుంచే వస్తుంది. ప్రేమయే దైవం. కాబట్టి, మీరు ప్రేమలో జీవించండి. ప్రేమ అనేసరికి మీరు ప్రాణమైనా ఇవ్వాలి. కాని, ఈనాడు ప్రాణ మిచ్చే ప్రేమకు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. స్వార్థంకోసం ప్రాణం తీయడానికి సిద్ధపడుతున్నారు.

**సత్యమైన ప్రేమ దైవప్రేమ ఒక్కటే!**

ప్రేమస్వరూపులారా! భగవంతుడు ప్రేమస్వరూపుడు. ఈ ప్రేమను మీరందరూ పంచుకోండి. ప్రేమ నిమిత్తమై జీవించండి. మీరు గొప్పగొప్ప డిగ్రీలు పొందినామని

sri sathyasai vachanamrutam

గర్వించవద్దు. ఈ డిగ్రీలు ప్రధానం కావు. దైవప్రేమకు మీరు పాత్రులు కావాలి. అది లేకపోతే ఈ డిగ్రీలన్నీ వ్యర్థమైనవే! లౌకిక ప్రేమ అశాశ్వతమైనది. సత్యమైన ప్రేమ దైవప్రేమ ఒక్కటే. దానిని మీరు సాధించాలి. ఆ ప్రేమయే మీ ప్రాణము. ఆ ప్రేమకోసం మీరు ప్రాణాలైనా ఇవ్వడానికి సంసిద్ధంగా ఉండాలి. అందరూ ఒకే తల్లి బిడ్డలని భావించుకొని మీరు ఒకరి నొకరు ప్రేమించుకోవాలి. అందరూ భగవంతుని బిడ్డలే! కనుక, అందరి యందున్నది ఒకే ప్రేమనే! మీ తల్లిదండ్రులు వేర్వేరుగా ఉండవచ్చును. కాని, ప్రాణం ఒక్కటిగానే ఉన్నది కదా! ప్రేమయే మీ ప్రాణంగా భావించుకోండి. అప్పుడే మీరు చదివిన చదువు సార్థకమవుతుంది. ప్రేమను మరచిన జీవితం నిరర్థకం. మీరు పంచుకోవలసింది లౌకికమైన ప్రేమ కాదు. లౌకికమైన ప్రేమ ప్రేమ కాదు. నిత్యసత్యమైన ప్రేమ హృదయసంబంధమైనది. అట్టి దివ్యమైన ప్రేమను పంచుకోవడానికి తగిన ప్రయత్నం చేయండి. ప్రేమ నిమిత్తమై పాటుపడండి. దైవప్రేమకు పాత్రులు కండి. మీరు 'డివైన్ లవ్' (దైవప్రేమ)ను ఆశిస్తున్నారు. కాని, లౌకికప్రేమ అనే 'డీప్ వైన్'ను సేవిస్తున్నారు. అటువంటి వారికి దైవప్రేమ ఏరీతిగా లభించగలదు? స్వార్థాన్ని మరచిన ప్రేమయే దైవప్రేమ. అట్టి ప్రేమను పెంచుకున్నప్పుడే మీ ప్రాణము దైవంతో చేరిపోతుంది. కాబట్టి, ప్రేమ నిమిత్తమై మీరు ప్రార్థించండి. ప్రేమ నిమిత్తమై జీవించండి. ప్రేమయే మీ గమ్యము. భగవత్ప్రేమకు మీరు పాత్రులైనప్పుడు జగత్తంతా మీకు దాసోహమంటుంది. భగవంతుని ప్రేమ అంత పవిత్రమైనది. కాబట్టి, నిత్యం మీరు భగవంతుని ప్రేమకై ప్రార్థించండి. ఈనాటి మానవుడు డబ్బే ప్రధానమని భావిస్తున్నాడు. డబ్బు ఒక నిమిషంలో వస్తుంది, మరొక నిమిషంలో పోతుంది. అది కాదు మనం కోరవలసింది.

**ప్రేమను పెంచుకోండి బంగారూ!**

విద్యార్థులారా! మీ నిమిత్తమై నేను ఎంతగానో పాటుపడుతున్నాను. నేను మీకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీకోసం ప్రాణమైనా అర్పితం చేస్తాను. భగవంతుణ్ణి ప్రేమించండి. అదే నిజమైన ప్రేమ. అట్టి ప్రేమను సంపాదించుకున్న వారే నిజమైన విద్యార్థులు. మీరు నిజమైన 'స్టూడెంట్'గా ఉండాలేగాని, 'స్టుపిడ్'గా తయారుకాకూడదు. తుచ్ఛమైన లౌకికప్రేమకై మీరు పాటుపడకూడదు. Heart to heart, love to love

sri sathyasai vachanamrutam

(హృదయంనుండి హృదయానికి, (ప్రేమనుండి (ప్రేమకు).... అదే నిజమైన (ప్రేమ. ఆవిధమైన (ప్రేమ ఉంటే మీకు ఏది కావలసినా నేనిస్తాను. (ప్రేమను హృదయపూర్వకంగా పంచుకోవాలి. ఆ (ప్రేమ నిమిత్తమై ఏమి చేయవలెనన్నా నేను చేస్తాను. ఈ దేహాన్నైనా అర్పితం చేస్తాను.

విద్యార్థులారా! విద్య అనగా ఏమిటి? మీరు నేర్చుకునే లౌకికమైన చదువు కాదు. విద్య అనగా కాంతితో కూడిన (ప్రేమ. ఎన్ని లైట్ల కాంతియైనా దీనికి సాటిరాదు. కనుక, (ప్రేమను పెంచుకోండి బంగారూ! అప్పుడే మీరు చదివిన చదువు సార్థకమౌతుంది. ఆ చదువును భగవంతునికి అర్పితం చేయండి. భగవంతుడిచ్చిన విద్యను తిరిగి భగవంతునికే అర్పితం గావించాలి. అతనిది అతనికే ఇవ్వాలిగాని, మరొకరికి ఇవ్వకూడదు.

**మీ ప్రేమను నాకివ్వండి, నా ప్రేమను మీరు తీసుకోండి**

దివ్యాత్మస్వరూపులారా! (ప్రేమయే (ప్రధానం. (ప్రేమయే (ప్రాణం. (ప్రేమయే గమ్యం. (ప్రేమయే మన జన్మము. కాబట్టి, (ప్రేమనే మనం పంచుకోవాలి. భగవద్గీతలో కూడా ఇదే చెప్పబడింది. (ప్రేమ ఫలితము ఇంత, అంత అని చెప్పలేము. అది అనంతమైనది. దానిని మీరు సంపాదించుకోండి. ఇంతకాలం ఇక్కడున్నందుకు మీరు చేయవలసింది ఇదే! నాపైన మీకు ఎంతో (ప్రేమ ఉన్నది. ఆ (ప్రేమను అందరితో పంచుకోండి. మీరందరూ (ప్రేమస్వరూపులే! మీరు (ప్రేమను పోగొట్టుకుంటే (ప్రాణమునే పోగొట్టుకున్నవారవుతారు. మీ (ప్రేమను నాకివ్వండి. నా (ప్రేమను మీరు తీసుకోండి. అదే నాకు కావలసింది. దేనికైనా నేను సిద్ధమే! ఈ దేహము మీదే! నేను దేహము కాదు. దేహముపైన నాకు లక్ష్యం లేదు. దేహాభిమానము గలవానికే లౌకికమైన (ప్రేమ ఉంటుంది. మీరు దేహాభిమానము లేని (ప్రేమను పెంచుకోవాలి. అప్పుడే శాశ్వతమైన ఆనందాన్ని అనుభవించగలరు. నిజంగా మీరు (ప్రేమతత్త్వమును తెలుసుకుంటే లౌకికమైన విషయాలను ఏమాత్రము ఆశించరు; మీ (ప్రేమ నిరంతరం దివ్యత్వంవైపు (ప్రవహిస్తూ ఉంటుంది.

**(తేదీ 22.11.2003, స్నాతకోత్సవం, సాయికుల్వంత్ సభామండపం)**

srisathyasaivachanamrutam